నడిచి, నడిచి అలిసిపోయిన కదలని కాళ్ళని దేహంతోనే ముందుకు తోసు కుంటూ "యింక నావాళ్లు కనిపించరు" అన్న నల్లని నిరాశ వీడిపోయి, తను కాపురం వుంటున్న చెట్టు. తన వాళ్లు కనిపించగానే, కొండంత సంతోషంతో ముందు కాళ్ళతో మొహం తుడుచుకొని సర్వేశ్వరుడ్ని స్మరిస్తూ ఆకాశంలోకి చూసింది చీమ, ఆమె రెండు సున్నిత మైన స్టీలు బంతులు అతిసున్నితమైన తీగతో కలిపి అతికి నట్టుంది

ఆ ఉదయం.

బాలభానుడు తన బంగారు చేతుల్తో ప్రపంచాన్ని కౌగలించుకున్న వేళ, తన చిన్న 'పపి' తను తిరిగిన జాడల్లోనే కళ్లు తిప్పుతోంది ఆమెను. ఆలశ్యం అవుతున్న కొద్దీ లేని సత్తువ తెచ్చుకొని, ఆకలి దాహం మరిచిపోయి పరిగెత్త ప్రారంభించిన ఆమెకు, ఎన్నో గంటలు నడిచేక మళ్లీ తేనె తుట్టనే చేరుకునేసరికి ఆకలి, దప్పి, బలం, ధైర్యం అన్నీ పోయి, ఎటు చూసినా ఆకలికి పొర్లే తన పిల్లలే కనిపించేయి.

కనిపించని పిల్లల బాధ ఊహించు కుంటూ ఆమె కోరలు బిగబట్టి నడుస్తూ సర్వ రక్షకుడ్ని ఎముకల్లోంచి ప్రార్థిస్తూ చేసిన ప్రయత్నం ఫలించి-తన వుట్ట, చెట్టు కనిపించి తన పిల్లంతా ఆకలిగానే తల్లి నోట్లోని మాంసం ముక్కని చూసి ఆత్రంగా బయటకు వచ్చేయి పిల్లలు.

ఆ సుందర దృశ్యం చూసిన చీమ ఆ అందాన్ని భరించలేక కళ్లు మూసు కుంది.

కాని కళ్ళు తెరిచే సరికి ఆ చీమకి కని పించినవి ఒక నల్లటి తోలు స్తంభం. దాని చుట్టూ దట్టంగా ఇనుపతీగల్లా పెరిగిన వెంట్రుకలూను. సత్తువ కోసం కళ్ళు టపటపా కొట్టుకొని మళ్లీ చూసింది చీమ ఇప్పుడు ఆమెకు కనిపించినవి రెండు తోలు స్తంభాలు. వాటిమీద ఒక పంచె, దాని మీద ఒక దేహం తల రెండుచేతులు ఆ చేతుల్లో ఒక విల్లు.

# పిట్ట-పురుగు

## (రివైజ్డ్)

### బీనాదేవి

పిల్లల్ని ఇల్లు వదలవద్దని బతిమాలి తిండి వేటకి బైల్దేరింది ఆ చీమ. బయలుదేరి అడవి అంతా నడిచింది. అడవిలో పంచ దార డబ్బాలూ, బెల్లం దిమ్మలూ ఉండవు. ఆఖరికి బియ్యం బస్తాలు కూడా ఉండవు. అంచేత దొరకని తిండి కోసం వెతుకుతూ లేని దార్లలో నడుస్తూ నేలకి బొట్టు బొట్టు కారుతున్న తేనె పట్టును ఆలశ్యంగా అయినా చూడగానే ఎంతో సంతోషించింది ఆమె. "ఇంక నా వాళ్ళందర్నీ పిలుచు కొని రావడమే ఆలశ్యం అనుకున్న ఆమె పిల్చుకొని రావడానికి అంత ఆలశ్యం ఔతుందనుకోలేదు. కొంత సేపయ్యేక "పిల్చుకు రాగలనా అనంత రక్షకా" అన్న నిరాశ కూడా పట్టుకుంది ఆమెను. ఎంచే తంటే ఆమె దారి తప్పిపోయింది, తన వున్న క్షేమంగానే వుండి తన కోసం ఎదురు చూస్తూండడం చూసి - మొహం ముందు కాళ్ళతో తుడుచుకొని ఆకాశం లోకి అనంత రక్షకుడికోసం చూడగానే కనిపించేయి- మధ్యాన్నం లేత ఆకాశంలో గాలి ఆకుల్లా మెరుస్తున్న చెట్టు ఆకులు ఆకులూ, పువ్వులులా కనిపిస్తున్న పిట్టల రెక్కలూను, ఇంకా పరీక్షగా చూస్తే ఒక పక్షి గూట్లోనుంచి దానిమ్మ మొగ్గ ల్లాంటి పక్షి పిల్లల ఎర్ర ముక్కులు కని పించేయి. ముక్కులు ముడుచుకునే వున్నాయి. ఆ ముక్కుల అందం చూసి మురిసిపోతున్న చీమకి తల్లి పక్షి మాం సం ముక్క పట్టుకు రావడం. పిల్లలు ముక్కులు తెరిచి అరిచేవరకు కనిపించనే లేదు. గూటి ద్వారం దగ్గర వాలిన

పరిస్థితి ఒక్క-క్షణంలో అర్థం అయి పోయింది ఆమెకు. ఆతోలు స్తంభాలు ఒక వేటగాడి కాళ్ళు. అతను ఆ పక్షి కుటుం బానికి బాణం గురిపెట్టి వదలడానికి సిద్ధంగా వున్నాడు. క్షణం ఆగితే తల్లి, పిల్లలు సర్వనాశనంఅయిపోతారు, తలుచు కుంటే ఆ చీమ ఆపక్షి కుటుంబాన్ని రక్షించ గలదు. కాని....కాని తను రక్షిం చిన ఆశత్రు కుటుంబానికే కనిపించకుండా తనూ. తన పిల్లలూ బతకాలి.

"సర్వేశ్వరా! నీలీలలు ఎవ్వరికీ అర్థం కావు. నువ్వు పులి-ఆవు, పాము-కప్ప, పిట్ట-పురుగు, గొప్ప-బీదా సృష్టించి ఒకే చోట పెట్టేవు. కాని ఒకరికి చేసిన ఉప కారం వృథాపోదు. పోనియ్యావ్" అను కుంది చీమ.



ఇంతలో ఈశ్వరుడి అ  అయింది. చీమ వేటగాడి కాలు వేట ౹క్కలా కరిచింది. చీమ వేటగాడ్ని  రవడం తల్లి పక్షి చూస్తూనే ఉంది. ఆ  రక్షణంలోనే గాలిని చీల్చుకుంటూ బాణ ౦ ఎగరడం - వేటగాడు తన రెండో కాలితో చీమని తన్నడం - బాణాన్ని తపి ౦చుకొన్న పక్షి కుటు౦బం చెట్టుకో పిట్టగా ఎగిరిపోవడం- కా అని పూర్తిగా తప్పించుకోని చీమ కాలు విరిగి నేలని పడడం - వేటగాడు చీమని ముచ్చటగా మూడు బూతులు తిట్టడం జరిగిపోయేయి. ఏరిగిన కాలు పూర్తిగా రాలిపోయి చీమ మళ్ళీ నడవ గలిగేసరికి ఎన్నాళ్ళు పట్టిందో ఆమె సమంగా చెప్పలేదు కాని ఆకాలం తన కుటుంబం అకలికి ఆహుతై పోవడానికి అతికొంచెం మాత్రం తక్కువని దానికి తెలుసు.

*   *   *

అబ్బ వర్షం!
అయ్యో వరద!!

అమ్మో ప్రళయం!!!

ప్రపంచం అంతా జలమయం. ఆకాశం లోంచి చూస్తే ప్రపంచం అంతా గాజుముక్కలా వుంది. కొంచెం కింద నుంచి చూస్తే సుళ్ళు తిరుగుతున్న నీటితో ఉడుకుతున్న గాజు పెనంలా వుంది.

ఆవేళకి మనుషులు వందుకొని ఎన్నాళ్లో అయింది. జంతువులు తిండి తిని చాలా రోజులే అయింది. ప్రపంచాన్ని తుడిచేస్తున్న నీటిలో ఈదలేని జంతువులు మొదటే మునిగి చచ్చేయి. ఈదగలిగినవి ఇంక ఈదలేక చచ్చేయి. అంతవరకు తన గూటి కొమ్మనే కరుచుకొని వున్న చీమని తల్లి పక్షి చూడలేదు. కాని ఆ చీమ కాళ్ళు పట్టు తప్పి నీటిలో పడిపోవడం మాత్రం పక్షి చూసింది. ఆప్రదేశం అంతా అడివి అవడం వల్ల చెట్ల తాకిడికి నీటివేగం పూర్తిగా తగ్గిపోయింది.

నీటిలో పడ్డ చీమ ఆ తల్లి పక్షిని చూసి నను రక్షించ మన్నట్లు - ఆ వరద ంతా దాని కన్నీరేనా అనిపించేంత ఏడి ంది. పక్షి వెంటనే తన గూట్లోని ఎండు ాకు చీమ దగ్గర పడేసింది. "చేసిన ఉప ారం ఊరికే పోనియ్యవు కదా దయామయా!" అనుకుంటూ చీమ ఆకుని ఎక్కడం - నీరు సుడి తిరిగి ఆకు పక్షి గూటి కిందకి రావడం - పక్షి ముక్కుతో ఆకుని, చీమని తన గూట్లోకి లాక్కోవడం ఒక్క క్షణంలో జరిగి పోయేయి.

"నన్ను ఇలా రక్షించిన నీకు ఎలా కృతజ్ఞత తెలుపుకోను భగావాన్" అంది చీమ.

"ఆమాటే నేనూ అందామనుకుంటున్నాను" అంది తల్లిపక్షి.

ఆ తర్వాత పక్షి పిల్లలు "ఇలాంటివి మరో వందైనా ఇవాళ చాలవు" అనుకుంటూ చీమని పంచుకు తినేశాయి. *


*Hearty Diwali Greetings :*

**Madras Enamel Works Ltd.**

Manufacturers of Vitreous Enamel Sign Boards & Wares

5, SYDENHAMS ROAD,

MADRAS-3.